గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 03-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-03 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-04 | 2022-06-05 | 2022-06-06 | 2022-06-07 | 2022-06-08 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 11.0 | 12.0 | 21.0 | 32.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 37.5 | 37.3 | 37.4 | 37.2 | 36.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.2 | 26.3 | 26.7 | 27.0 | 26.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 64 | 63 | 64 | 62 | 66 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 47 | 49 | 50 | 48 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 4.0 | 4.0 | 5.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 280 | 220 | 270 | 290 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 7 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 37-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 26-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగ పంటలో పచ్చ దోమ ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి. లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెధజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సం ను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి . |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టెబుకొనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వ చనిపోయిన మొక్కలనుండి మొవ్వను పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |